ప్రభాత జయభేరి

తెలుగు దినపత్రిక

jayabheridaily.com

02-06-2024

ఆదివారం

మల్కాజిగిరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

jayabheri

సంపుటి : 01 | సంచిక : 282 | పేజీలు : 8 | వెల : 4



జయభేరి దినపత్రిక జయభేరి చానల్లో నికార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా..

ఆసక్తి కలిగిన యువతీ యువకులకు అవకాశం

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

jayabherinews@gmail.com

jayabheridaily.com

+91 9391 544 889

JB జయభేరి




# రేవంత్ మార్క్ దిశగా అడుగులు

**జయభేరి, హైదరాబాద్, జూన్ 1:**

అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టి..సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతూ తనదైన మార్పును చూపించిన సీఎం రేవంత్ ఇకపై తన మార్క్ ను చూపించబోతున్నారు. ఒక పక్క జాతీయ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ తెలంగాణ ప్రాంతీయ తత్వాన్ని, అస్తిత్వాన్నికాపాడేది కాంగ్రెస్ పార్టీయే అని బలంగా జనంలో నాటుకుపోయేలా చేయాలని చూస్తున్నారని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. సరిగ్గా వంద రోజుల పాలన అవగానే పార్లమెంట్ ఎన్నికల కోడ్ తో పథకాలన్నీ పెండింగ్ లో ఉండిపోవడం...అన్ని పార్టీలు ఎలక్షన్ మూడ్ లోకి రావడంతో ఇప్పటిదాకా రేవంత్ రెడ్డి తన మార్క్ ను చూపించలేకపోయారు. ఇకపై తెలంగాణ ప్రాంతీయతను కూడా మిళితం చేసి తానేమిటో నిరూపించుకోవాలనుకుంటున్నారని రాజకీయ పండితులు అంటున్నారు. ఇందులో భాగంగానే కేసీఆర్ మూలాలపై దెబ్బకొట్టాలని చూస్తున్నారు. ఇప్పటిదాకా తెలంగాణ అంటే కేసీఆర్ అని చెప్పుకుంటూ తెలంగాణ తెచ్చింది తానేనంటూ తెలంగాణ జాతి పితగా, తెలంగాణకు తానే ఓ బ్రాండ్ అంబాసిడర్ గా అనుకుంటున్న కేసీఆర్ ను అటు పార్టీ పరంగా...

...మిగతాది 2 లో

# నవతెలంగాణకు పదేళ్లు

ప్రత్యేక తెలంగాణ అనే స్వప్నం సాకారం అయి పదేళ్లు అయింది. మొదటి విడత ఉద్యమంలో విజయవంతం కాకతపోయినప్పటికీ రెండో దశ ఉద్యమంలో మాత్రం తెలంగాణ ప్రజలు విజయం సాధించారు. స్వరాష్ట్రాన్ని సాధించుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాల లక్ష్యంతో పోరాడిన అనేక మంది యువత ప్రాణ త్యాగాలకూ వెనుకడుగు వేయలేదు.

**జయభేరి, హైదరాబాద్, జూన్ 1:**

సబ్బండ వర్గాలన్నీ ఏకతాటిపైకి వచ్చి స్వయం పాలన తెచ్చుకున్నాయి. జూన్ రెండో తేదీకి స్వయం పాలన ప్రారంభమై పదేళ్లు అవుతుంది. మరి అనుకున్న విధంగా తెలంగాణ అభివృద్ధి చెందిందా?. ప్రజల ఆకాంక్షలు నెరవేరేదిశగా తెలంగాణ సాగుతోందా ?రాజకీయ పరిణామాలు ఇతర విషయాలు పక్కన పెడితే ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు.. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణకు ఎంతో మార్పు వచ్చింది. ప్రజలకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాల కల్పనలో ముందడుగు వేశారు. ప్రజలకు విద్య, వైద్య, ఉపాధి సౌకర్యాలు కల్పించడంలో గణనీయమైన ప్రగతి కనిపిస్తోంది. హైదరాబాద్ నగరం ఊహించనంతగా విస్తరిస్తోంది. తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం రికార్డుల స్థాయిలో పెరుగుతోంది. ప్రజలకు అవసరమైన నీరు, విద్య వంటి కనీస అవసరాల విషయంలో ప్రజలు ఊహించని రీతిలో అభివృద్ధి సాధించింది. తెలంగాణకు పెద్ద ఎత్తున వలస వస్తున్నప్రజల కారణంగా పెరుగుతున్న జనాభా వాల్ల వారి అవసరాలు తీర్చడం ప్రభుత్వాలకు ఎప్పటికప్పుడు సవాల్ గా మారుతున్నప్పటికీ.. వాటిని అందుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.గత పదేళ్లలో హైదరాబాద్ ఎవరూ ఊహించలేని విధంగా ఎదిగింది. పదేళ్ల కిందట ఔటర్ రింగ్ రోడ్ లోపలే హౌసింగ్ ప్రాజెక్టులు ఉండేవి. కానీ ఇప్పుడు ఔటర్ దాడి ఇరవై కిలోమీటర్ల వరకూ నగరం విస్తరిస్తోంది. అందుకే రీజనల్ రింగ్ రోడ్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అది కూడా రూపాంతరం చెందితే.. నిర్మాణం పూర్తయితే.. హైదరాబాద్ నగరం చెన్నై, బెంగళూరు వంటి నగరాలను మించి అతి పెద్ద నగరంగా ఆవిర్భవిస్తుంది. రాజకీయ పార్టీలు .. రాజకీయంగా ఎన్ని విమర్శలు చేసుకున్నా.. సొంత రాష్ట్ర రాజధానిపై మాత్రం ఎప్పుడూ చిన్న చూపు చూపడం లేదు. హైదరాబాద్ కు ఏది అవసరమో అ ప్రాజెక్టులు చేపట్టేందుకు కొత్త ప్రభుత్వం కూడా ఆసక్తిగా ఉంది. మసీని సుందరీకరణ చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారు. అలాగే నలు వైపులా మెట్రోల నిర్మాణానికి సన్నాహాలు పూర్తయ్యాయి. గత పదేళ్లలో బీఆర్ఎస్ హయాంలో నగరంలో ఏ మూలు చూసినా ఫ్లైఓవర్లు.. అండర్ వేలు నిర్మంచారు. ట్రాఫిక్ సమస్యలను తీర్చడానికి ప్రయత్నించారు. అయితే పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా

...మిగతాది 2 లో



# అమరులకు కేసీఆర్ నివాళి..

- అమరజ్యోతి వరకు కొవ్వొత్తుల ర్యాలీ
- ర్యాలీలో పాల్గొన్న కేటీఆర్, హరీశ్

**జయభేరి, కవాడిగూడ, జూన్ 1:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలను బీఆర్ఎస్ ప్రారంభించింది. దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా మూడు రోజులపాటు ఉత్సవాలను నిర్వహించాలని గులాబీ బాస్ కేసీఆర్ నిర్ణయించిన విషయం తెలిసిందే..! ఇందులో భాగంగా కేసీఆర్ గన్‌పార్క్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కొవ్వొత్తిని చేతబట్టి పార్టీ నాయకులతో కలిసి.. సచివాలయం ఎదురుగా ఉన్న అమరజ్యోతి వరకు కొవ్వొత్తుల ర్యాలీని ప్రారంభించారు. కొవ్వొత్తుల ర్యాలీలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, గంగుల కమలాకర్, పార్టీ నేతలు పాల్గొని.. అమరవీరుల స్థూపం వరకు పాదయాత్రగా వెళ్లారు. అక్కడ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే

...మిగతాది 2 లో

# వేడుకలకు గవర్నర్ ను ఆహ్వానించిన సీఎం

**జయభేరి, హైదరాబాద్ :**

రాజ్ భవన్ లో గవర్నర్ రాధాకృష్ణన్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం నాడు భేటీ అయ్యారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు గవర్నర్ ను ఆహ్వానించారు.





# బిజెపిఎన్ డిఏ కూటమి 303 కు పైగా సీట్లు

**జయభేరి, న్యూఢిల్లీ, జూన్ 1:**

2024 ఎగ్జిట్ పోల్స్ కు కొన్ని గంటల ముందే ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బిజెపిఎన్ డిఏ కూటమి లోక్ సభ ఎన్నికల్లో 303 కు పైగా సీట్లు గెలుస్తుందని అన్నారు. బిజెపి ఈసారి మెరుగైన ఫలితాలతో తిరిగొస్తుందన్నారు. ఆయన 'ద ప్రింట్' కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాలు చెప్పారు. బిజెపి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడులో తన సంఖ్యను పెంచుకుంటుందని కూడా అన్నారు.'' మోడీ నేతృత్వంలోని బిజెపి తిరిగి అధికారంలోకి వస్తుంది. మునుపటి కన్నా కాస్త మెరుగైన ఫలితాలతోనే అధికారంలోకి వస్తుంది'' అని ప్రశాంత్ కిశోర్ చెప్పినట్లు ఎన్ డిటివి పేర్కొంది.

# మేడిగడ్డకు నిపుణుల కమిటీ..!

**జయభేరి, హైదరాబాద్:**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీను నిపుణుల కమిటీ సందర్శించనుంది. నిర్మాణపరంగా, నాణ్యత పరంగా, నిర్వహణ పరంగా లోపాలను వెలికితీయడంతో పాటు వాటికి బాధ్యులను గుర్తించేందుకు నియమించిన జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్‌కు సాంకేతిక అంశాల్లో సాయం కోసం వేసిన ఈ కమిటీ ఆయా

...మిగతాది 2 లో



# మూడో సారి కూడా మోదీనే..

- ఎన్డీయే గెలుపు ఖాయమే
- మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అంచనా ఇదే



ఏడు దశల్లో జరిగిన లోక్ సభ ఎన్నికల పోలింగ్ జూన్ 1న ముగిసింది. సాయంత్రం 6.30 గంటల నుంచి న్యూస్ ఛానళ్లు ఎగ్జిట్ పోల్ ఫలితాలను విడుదల చేస్తున్నాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ మాత్రం మరోసారి ఓటర్లు మోదీ నాయకత్వానికే ఓటు వేశారని అంచనా వేస్తున్నాయి. 2024 ఎగ్జిట్ పోల్స్ పై అందరి దృష్టి కేంద్రీకృతమై ఉంది. ఏప్రిల్ 19న ప్రారంభమైన లోక్ సభ ఎన్నికల ఏడు దశల మారథాన్ పోలింగ్ ప్రక్రియ జూన్ 1 శనివారంతో ముగిసింది. జూన్ 1న ఎన్నికల పోలింగ్ ముగిసిన తరువాత, శనివారం సాయంత్రం 6.30 నుంచి వివిధ సంస్థలు, న్యూస్ చానళ్లు తమ ఎగ్జిట్ పోల్స్ అంచనాలను వెల్లడిస్తున్నాయి. వాటిలో ఇండియా టుడేయాక్సిస్ మై

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## నవతెలంగాణకు పదేళ్లు

సౌకర్యాలు కల్పించడం ఓ సవాల్ గా మానే మారింది. అయితే అన్ని సమస్యలు ఒకే సారి పరిష్కారం కాలేవు.. ఒకదాని తర్వాత మరొకటి సమస్యలు పుట్టుకొస్తూనే ఉంటాయి. ఇలాంటి కోణంలో ఆలోచించినప్పుడు.. ఇతర నగరాలతో పోల్చి చూసినప్పుడు గత పదేళ్లలో తెలంగాణ అనూహ్యమైన అభివృద్ధిని సాధించిందని అనుకోవాలి. ప్రత్యేక రాష్ట్రంలో హైదరాబాద్ భాండాగారంగా మార్చుకోవడంలో సక్సెస్ అయ్యారని అనుకోవచ్చురాష్ట్ర విభజన సమయంలో అందరూ ఎక్కువగా ఆందోళన చెందిన అంశం విద్యుత్. తెలంగాణలో స్థాపిత విద్యుత్ సామర్థ్యం తక్కువ.అందుకే ఏపీ నుంచి ఎక్కువ కరెంట్ తెలంగాణకు వచ్చేలా విబజన చట్టంలో పెట్టారు. అయితే చాలా వేగంగా తెలంగాణ ప్రభుత్వం వేగంగా స్వయం సమృద్ధి సాధించింది. ఎక్కడా ప్రజలకు ఇబ్బంది రాకుండా చూసుకుంది. విద్యుత్ ఉత్పాదక పెంచిందా.. కొనుగోలు చేసిందా అన్న విషయాలను పక్కనపెడితే ప్రజలకు సమస్యలు రాకుండా చూసుకుంది. అలాగే ప్రజలకు తాగు, సాగునీరు విషయంలోనూ ఉమ్మడి రాష్ట్రంలోని సమస్యలను అధిగమించగలిగారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా కుళాయి సౌకర్యం కల్పించారు. వాతావరణం అనుకూలించడం.. కాళేశ్వరం వంటి ప్రాజెక్టుల ద్వారా సాగునీటి విషయంలోనూ తెలంగాణ పురోగతి సాధించిందని అనుకోవచ్చు. తెలంగాణ ఉద్యమంలో కీలక అంశం నీరు. అందుకే తెలంగాణ ఏర్పడగానే కేసీఆర్ రీ ఇంజినీరింగ్ చేశారు. ప్రాజెక్టులు రీ డిజైనింగ్ చేశారు.కాళేశ్వరం,పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుల స్వరూపాన్ని మార్చి మరింత విశాలమైన ప్రయోజనాలు అందేలా తీర్చిదిద్దారు. కాళేశ్వరం ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేశారు. కానీ పాలమూరు రరంగారెడ్డి విషయంలో పెద్దగా ముందడుగు వేయలేకపోయారు.కానీ కాళేశ్వరం ప్రాజెక్టు ఎన్నికలకు వెళ్లే ముందు కుంగిపోవడం సమస్యగా మారింది. ఆ ప్రాజెక్టు పునర్వియోగానికి అనేక ప్రయత్నాలు చేయాల్సి ఉందన్న అంచనాలు వేస్తున్నాయి. పదేళ్లు తెలంగాణ పయనాన్ని చూస్తే.. ఉమ్మడి రాష్ట్రంతో పోలిస్తే.. మెరుగైన అభివృద్ధి సాధించామన్న అభిప్రాయానికి రావొచ్చు. ఈ విషయంలో తెలంగాణ సాధన ప్రయోజనాలను సాధించే దిశగా పయనం సాగుతోందని సంతృప్తి చెందవచ్చని ఉద్యమకారులు అంచనా వేస్తున్నారు.

## రేవంత్ మార్క్ దిశగా అడుగులు

ఇటు సెంటిమెంట్ పరంగా జనానికి దూరం చేయాలనే యోచనలో రేవంత్ ఉన్నారని రాజకీయ విమర్శకులు అంటున్నారు. జూన్ 2న జరగబోయే తెలంగాణ ఆవిర్భవ దశ వార్షికోత్సవాన్ని వైభవంగా జరిపించేందుకు సన్నాహాలు చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి.త్వరలో జరగనున్న మంత్రి వర్గ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా రేవంత్ అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా ఏపీ, తెలంగాణ విభజన అంశాలు అందుకు సంబంధించిన ఉద్యోగులు, ఆస్తులు, అప్పులు తదితర అంశాలపై నివేదికలివ్వాలని ఇప్పటికే అధికారులను సీఎం ఆదేవించారు. వాటికి పరిష్కార మార్గాలను కూడా సూచించాలని ఆదేశించారు. సున్నితమైన ఉద్యోగుల బదిలీ అంశం కూడా సయోధ్యతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జఠిలమైన కృష్ణా జలాల అంశాలపైనా చర్చించనున్నారు. ఇక జూన్ 2 తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం తర్వాత ఇప్పటిదాకా ఉమ్మడి రాష్ట్రంలో ఏపీ ఆధీనంలో ఉన్న లేక్ వ్యూ గెస్ట్ హౌస్ వంటి భవనాలను స్వాధీనం చేసుకోవాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలోనూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిర్భవ వేడుకలు జరిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మంత్రి వర్గ భేటీలో ఈ అంశాల ప్రస్తావన కూడా ఉంటుందని భావిస్తున్నారు.పదేళ్లుగా కొనసాగుతున్న తెలంగాణ చిహ్నాలన్నీ మార్చాలని నిర్ణయించింది. గతంలో హైదరాబాద్‌లో సమావేశమైన మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయాలు సైతం తీసుకుని అందరినీ ఆశ్చర్యపరించింది. వాటిలో ప్రభుత్వ అధికార రాజముద్ర, వాహనాల నంబర్ ప్లేట్లపై పేరు మార్పు, తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు వంటివి చేయాలని మంత్రివర్గం సంచలన ర్ణయాలు తీసుకుంది. ఇక ఇన్నాళ్లు వాహనాల నంబర్ ప్లేట్లపై కొనసాగుతున్న టీఎస్ పేరును కాస్త టీజీగా మార్చాలని కూడా నిర్ణయించింది. ఇప్పుడు కొత్తగా కొనుగోలు చేసే వాహనాల నంబర్ ప్లేట్లన్నీ టీజీ పేరుతో కొనసాగుతున్నాయి. అలాగే రాష్ట్ర గేయంపై ఉన్న గందరగోళానికి గత మంత్రివర్గ సమావేశంలోనే స్పష్టత వచ్చింది. రాష్ట్ర అధికార గేయంగా 'జయ జయహే తెలంగాణ'ను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. గత బీఆర్ఎస్ పాలనలో తీసుకున్న చిహ్నాలు, తెలంగాణ తల్లి విగ్రహం, రాజముద్ర వంటివి మారుస్తున్నట్లు సీఎం స్పష్టంచేశారు. అవన్నీ గత ప్రభుత్వం దొరలతనానికి నిదర్శంగా అవి ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు అంటున్నాయి. ఇకపై ఆ చిహ్నాలన్నీ తెలంగాణ ఆత్మ ప్రతిబించించేలా ఉండాలని అనుకుంటున్నారు సీఎం రేవంత్. రాష్ట్రంలో గత ఆనవాళ్లన్నింటినీ సమూలంగా మార్చేస్తానని, ఏ ఒక్క ఆనవాలు లేకుండా చేసే జిమ్మేదారీ తనదని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు అప్పట్లో. 'గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగదు. గత ఆనవాళ్లన్నింటినీ సమూలంగా మార్చేసే బాధ్యత మాది. ఏం చింతించకండి.. ఇకపై బీఆర్ఎస్ ఒక్క ఆనవాలు కూడా కనిపించదు. మీ ఏ ఒక్క ఆనవాలు లేకుండా చేసే జిమ్మేదారీ నాది' అని అన్నారు. దీనితో రేవంత్ స్ట్రాటజీ ఏమిటో అర్థమవుతోంది. కేసీఆర్, బీఆర్ఎస్ మూలాలను సమూలంగా పాతర వేసేలా రేవంత్ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ విషయంలో చొరవచూపి వచ్చేలా చేస్తే... తెలంగాణ రాష్ట్రం తనవలనే వచ్చిందని చెప్పుకుంటూ సెంటిమెంట్ ఓట్లతో పదేళ్లు పాలించిన కేసీఆర్ ఆటలు ఇకపై సాగనివ్వకూడదని అనుకుంటున్నారు రేవంత్ అని రాజకీయ పండితులు భావిస్తున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌లో క్యూ కట్టేలా చేస్తూ బీఆర్ఎస్ పార్టీని కుదేలుగా మార్చిన రేవంత్ రెడ్డి ఇకపై తెలంగాణ సెంటిమెంట్ నుంచి కేసీఆర్ ను దూరం చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోందని రాజకీయ విమర్శకులు అంటున్నారు.

## అమరులకు కేసీఆర్ నివాళి..

రసమయి బాలకిషన్ తదితరులు తెలంగాణ అమరవీరులను స్మరిస్తూ గీతాలను ఆలపించారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**ఈ మట్టి బిడ్డగా గర్వపడుతున్నా: కేటీఆర్**

అమరవీరుల స్థూపం వద్ద కేటీఆర్ ఉద్వేగంగా మాట్లాడారు. ''మాజీ సీఎం కేసీఆర్ 24 ఏళ్ల క్రితం టీఆర్ఎస్‌ను ప్రారంభించారు. 2001 ఏప్రిల్ నుంచి 2014 జూన్ వరకు అవిశ్రాంత పోరాటం చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా.. వెనుకడుగు వేయలేదు. రాష్ట్రం ఏర్పడి దశాబ్దకాలమైంది. ఇక్కడ కనిపిస్తోన్న అందమైన సచివాలయం, అమరవీరుల జ్యోతి, ఎత్తయిన అంబేడ్కర్ విగ్రహం తెలంగాణలో జరిగిన అభివృద్ధికి చిన్న ఉదాహరణ'' అని వివరించారు. తెలంగాణ మట్టి బిడ్డగా గర్వపడుతున్నానన్నారు. పదేళ్లు విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపామని, దేశానికి ఆదర్శంగా నిలిచామని చెప్పారు.

**అమరుల స్మరించుకోవద్దా..?**

అమరుల త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రంలో వారిని స్మరించుకునే అవకాశాన్ని రేవంత్ ప్రభుత్వం కల్పించడం లేదని బాల్క సుమన్, రసమయి ఆరోపించారు. కొవ్వొత్తుల ర్యాలీకి అనుమతినిచ్చిన సర్కారు.. మైకుల వినియోగంపై నిషేధం విధించిందని వాపోయారు. ''మైకులను పోలీసులు తీసుకెళ్లి మా గొంతులను ఆపలేరు. అమరుల త్యాగాలను స్మరించుకునేందుకు గాయకుల గొంతులు, ప్రజల కోరస్ చాలు. పోలీసుల తీరు సరైంది కాదు'' అని వ్యాఖ్యానించారు. కాగా.. పోలీసులు మైకులను తీసుకెళ్లే సమయంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, బాల్క సుమన్ తదితరులు వారితో వాగ్వాదానికి దిగారు.

## మేడిగడ్డకు నిపుణుల కమిటీ..!

బ్యారేజీలను సందర్శించనుంది. సివిల్ స్ట్రక్చరల్ అంశాల కోసం ఎన్ఐటీ వరంగల్ పూర్వ ప్రొఫెసర్ సి.బి. కామేశ్వరరావు, మెకానికల్ రంగంపై డ్యామ్ సేఫ్టీ రివ్యూ ప్యానల్ నిపుణుడు మాజీ చీఫ్ ఇంజనీర్ కె. సత్యనారాయణ, జియో టెక్నికల్ అంశాలపై ఎన్ఐటీ వరంగల్ ప్రొఫెసర్ కె. రమణమూర్తి తదితరులతో కమిటీ వేయగా ఆ కమిటీ బ్యారేజీలను తనిఖీ చేయనుంది. జూన్ 7. 8 తేదీల్లో కమిషన్ చైర్మన్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ఆయా బ్యారేజీలను పరిశీలించనున్నారనే నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న మరమ్మతులను కమిటీ పరిశీలించనుంది. ఇక మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు ఏ విధంగా ఉన్నాయో కేంద్ర సంస్థలతో భూభౌతిక, భూసాంకేతిక పరీక్షలు చేయించాలని జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ,ఎన్‌డీఎస్ఏ, నివేదిక ఇచ్చిన విషయం విదితమే. పుణేలోని కేంద్ర నీటి, విద్యుత్ పరిశోధన సంస్థ,సీడబ్ల్యూపీఆర్ఎస్, ఢిల్లీకి చెందిన కేంద్ర మృత్తిక, ఇతర భూపదార్థాల పరిశోధన కేంద్రం,సీఎస్ఎంఆర్ఎస్ తో, హైదరాబాద్‌లోని జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ, ఎన్‌జీఆర్ఏ తో అధ్యయనం చేయించాలని ఎన్‌డీఎస్ఏ సిఫారసుచేయగా, ఒక్క సీడబ్ల్యూపీఆర్ఎస్ మాత్రమే స్పందించి, నిపుణులను పంపించి, ఒక్కో బ్యారేజీ పరీక్షకు కోటి చొప్పున 3 కోట్లు అవుతాయని అంచనాలు సమర్పించింది..

# పది వసంతాల తెలంగాణ

- తెలంగాణ సాధన కోసం ఆత్మార్పణ చేసుకున్న అమరవీరులకు నివాళులు
- తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

**జయభేరి, హైదరాబాద్ :**

ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. సరిగా తొమ్మిదేళ్లు పూర్తయ్యాయి. తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న తెలంగాణ అవతరణ దినోత్సవం నిర్వహిస్తుంది. ఈ రోజున హైదరాబాదుతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవతరణ ఉత్సవాలు జరుగుతాయి.మండల స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు అందించడం జరుగుతుంది.దశాబ్దాలుగా అంటే 1969 నుండి 2014వరకు వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు. ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసింది. ఆ ప్రతిపాదనలతో 2013, జూలై 30న



ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించగా... 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 (ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లు, లేదా తెలంగాణ బిల్లు) ను ప్రవేశపెట్టింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది.

# అందరూ సంతోషంగా భాగస్వామ్యం కావాలి

- పెరెడ్ గ్రౌండ్ లో జరగబోయే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రులు పొన్నం, జూపల్లి

**జయభేరి, సికింద్రాబాద్ద**

పెరెడ్ గ్రౌండ్ లో జరగబోయే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను మంత్రులు పొన్నం, జూపల్లి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఎమ్మెల్యే దానం నాగేందర్ రాజ్యసభ సభ్యులు అనిల్ యాదవ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజయ్య ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నప్పటికి ప్రజాస్వామికంగా ప్రజలు కోరుకున్న తెలంగాణ జూన్ 2 ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం. తెలంగాణ కోసం ఉద్యమించిన ప్రతి పౌరుడు, కుల సంఘాల జేఏసి, తెలంగాణ సమాజం ఆర్టీసి, సింగరేణి, జర్నలిస్ట్ లు, ఎన్జీవోలు, రిటైర్డు ఉద్యోగులు, కళాకారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తెలంగాణ ఆకాంక్షలను అందరూ గమనించాలి. ప్రాణాలు అర్పించి సాధించుకున్న తెలంగాణలో సంవత్సరాలు మరోక నియంతృత్వ వేధికకు మారిన పరిస్థితి ఏర్పడింది. మార్పు కోరుకుంటూ ప్రజలు ప్రజాస్వామిక తెలంగాణని ప్రజల పాలన తెచ్చుకున్నటువంటి వేడుకలు.ప్రతి తెలంగాణ బిడ్డ ఉత్సాహంగా జరుపుకోవాలి అందరూ భాగస్వాములు కావాలి. తెలంగాణ కి ఒక గీతం ఉండాలని ఆనాడు ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన గీతాన్ని రాష్ట్ర గీతంగా నిర్ణయించుకొని నేడు ఆవిష్కరించుకుంటున్నం. అమరవీరుల కుటుంబాలను సన్మానించుకుంటున్న సందర్భంలో తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పోరాడినటువంటి వారిని జ్ఞాపకం చేసుకుంటాం.



రాబోయే భవిష్యత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏవిధంగా ఉండలో రేపటి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నాం.రాజకీయంగా విమర్శలకు వేదిక కాదు. అన్ని పార్టీలు వేడుకలు జరుపుకోవాలి, అందరూ భాగస్వాములు కావాలి. ఆనాటి తెలంగాణ పార్లమెంట్ సభ్యులంగా సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చే విషయంలో ఒక అడుగు వెనక్కి వేసిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాకపోయేది.ప్రతి తెలంగాణ పౌరుడు, ఏ రాజకీయ పార్టీ అయినా సోనియా గాంధీ పాత్ర తెలంగాణ ఏర్పాటును ప్రతి ఒక్కరూ కొనియడాల్సిందే. వారికి కృతజ్ఞతలు చెప్పేటువంటి బాధ్యత ప్రతి పౌరుడిది.పార్లమెంట్ వేదికగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఇప్పుడు కాకపోతే మళ్ళీ ఎప్పుడు తెలంగాణ రాదని గళమెత్తి తెలంగాణ వాదాన్ని బలంగా వినిపించాయి. ప్రస్తుత ప్రధానమంత్రి తెలంగాణ సమాజన్ని అవహేళన పరిచే విధంగా తెలంగాణ అమరులని కించపరిచే విధంగా తల్లిని చంపి బిడ్డను తెచ్చుకున్నారని అనే మాట ప్రతి తెలంగాణ బిడ్డగా స్పందించాలి.తెలంగాణ ఏర్పాటు లో సుష్మ స్వరాజ్ పాత్ర మరిచిపోము.కానీ ప్రధాని స్వయంగా తెలంగాణా ఏర్పాటును అవమనపరిస్తే ఉద్యమకారులుగా ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలి. రాబోయే కాలంలో తెలంగాణ అన్ని రంగాలుగా మరింత ముందుకు పోవాలి.గతంలో ఆత్మ గౌరవం లేకుండా ఉండే. తెలంగాణ వేడుకలు రాష్ట్ర జన్మదినంగా అందరూ సంతోషంగా జరుపుకోవాలి. ప్రతి గ్రామాన తెలంగాణ రాష్ట్ర అవిర్భావా వేడుకలు జరుపుకోవాలి. మాజీ ముఖ్యమంత్రి అయినా వారిని కూడా గౌరవించాలని ఆహ్వానం పలికాము. అందరూ సంతోషంగా భాగస్వామ్యం కావాలి. గతంలో పెట్టినప్పుడు అందరి అభిప్రాయాలు తీసుకున్నారా. ఎవరి సలహాలు అయినా తీసుకున్నారా.? తెలంగాణ వాస్తావా పరిస్థితులు, భౌగోళిక చరిత్ర , అమరవీరులకు పై క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది.గతంలో మాట్లాడడానికి కూడా దిక్కు లేకుండే. గతంలో మాట్లాడే హక్కు కూడా లేకుండే వారు నిరసన తెలుపుకోవచ్చు. ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణం నుండి పిల్లి శాపనార్థాలు పెడుతున్నారు.ప్రభుత్వం కూలిపోతుందని బీజేపీ బిఆర్ఎస్ కలిసి మాట్లాడుతున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు.

# మూడో సారి కూడా మోదీనే..



మొదటిపేజీ తరువాయి

ఇండియా, ఏబీపీ సీఓటర్, న్యూస్ 24టుడేస్ చాణక్య, రిపబ్లిక్ టీవీ పీఎం ఏఆర్క్యూమ్యాట్రిజ్, టైమ్స్ నౌ బుల్స్ ఐ, ఎన్డీటీవీ ఇండియా జన్ కీ బాత్, టీవీ9 భారతవర్ష్ పోల్స్టార్ట్ తదితర జాతీయ న్యూస్ ఛానళ్లు, ఏజెన్సీలు ఉన్నాయి. కాగా, 2024 లోక్ సభ ఎన్నికల ఏడో దశ పోలింగ్ ముగిసినట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది.ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతమైన చండీగఢ్ లో చివరి దశ పోలింగ్ జరిగింది.

ఈసీఐ ప్రకారం మధ్యాహ్నం 3 గంటల వరకు 60.14 శాతం ఓటింగ్ తో చివరి దశలో జార్ఖండ్ ముందంజలో ఉంది. బీహార్, చండీగఢ్, ఒడిశా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఏడో దశలో పోలింగ్ జరిగింది.

కాగా, 2024 లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ఘన విజయం సాధిస్తుందని రిపబ్లిక్ టీవీ పీ మార్క్ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది. ఎన్డీయే కు 359 సీట్లు, ఇండియా కూటమికి 154 సీట్లు, ఇతరులకు 30 సీట్లు వస్తాయని పేర్కొంది. అలాగే, ఇండియా న్యూస్ డీ డైనమిక్స్ ఎగ్జిట్ పోల్స్ అంచనాల ప్రకారం ఎన్డీయేకు ఈ ఎన్నికల్లో 371 స్థానాలు, ఇండియా కూటమికి 125 సీట్లు వస్తాయి. ఇతరులు 35 నుంచి 45 సీట్లు గెల్చుకుంటారు. ఎన్డీటీవీ ఇండియా ఎగ్జిట్ పోల్ కూడా ఎన్డీయే విజయాన్నే అంచనా వేసింది. ఎన్డీటీవీ ఇండియా ఎగ్జిట్ పోల్ ప్రకారం ఈ ఎన్నికల్లో ఎన్డీయే 365 సీట్లలో, ఇండియా కూటమి 142 స్థానాల్లో, ఇతరులు 36 సీట్లలో విజయం సాధిస్తాయి.

మరోవైపు, తమిళనాడు ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తుందని ఇండియా టుడే యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్ తేల్చింది. ఇండియా టుడే ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. తమిళనాడులో ఇండియా కూటమికి 26 నుంచి 30 సీట్లు వస్తాయి.

బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 1 నుంచి 3 సీట్లు రావచ్చు. ఇతరులు 5 నుంచి 6 సీట్లలో గెలుపొందవచ్చు. అయితే, కర్నాటకలో ఈ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ హవా కనిపిస్తోందని ఇండియా టుడే ఎగ్జిట్ పోల్ తేల్చింది. కర్నాటకలో బీజేపీ 23 నుంచి 25 సీట్లు, కాంగ్రెస్ 3 నుంచి 5 సీట్లు గెల్చుకుంటుందని ఇండియా టుడే సర్వే తేల్చింది. పంజాబ్ లో కూడా కాంగ్రెస్ కు కాస్త ఊరట లభిస్తుందని ఇండియా టుడే సర్వే తేల్చింది. పంజాబ్ లోని మొత్తం 13 స్థానాల్లో కాంగ్రెస్ కు 7 నుంచి 9 సీట్లు వస్తాయని వెల్లడించింది.

# అమరుల యాదిలో తెలంగాణ

- స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులందరికి ఘన నివాళులు
- పీర్జాదిగూడ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా దశాబ్ది వేడుకలు

**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలన్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ సూచనలతో పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నగర పరిధిలోని అమర వీరుల స్తూపం వద్ద స్వరాష్ట్ర సాధనలో అసువులు బాసిన అమరవీరులకు ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాలి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నీళ్లు, నిధులు, నియామకాలు.. ఈ నినాదంతో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున





లేసింది. కోట్లాది మందిని ఏకం చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన దిశగా సాగింది. ఎంతో మంది తెలంగాణ అమరవీరుల త్యాగఫలంతో, ఉద్యమకారుల పోరాటంతో 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో అన్ని వర్గాలవారు పాల్గొన్నారన్నారు. ఎంతోమంది ఈ రాష్ట్రం కోసం ప్రాణత్యాగాలు చేశారని, తెలంగాణ ఉద్యమ అమరవీరులందరికీ, వారి అంకిత భావానికి హృదయపూర్వకంగా నివాళి అర్పిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, యూత్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, డివిజన్ల అధ్యక్షులు జావీద్ ఖాన్, ఆంజనేయులు, బాలరాజు, వెంకన్న, యాసారం శ్రీనివాస్, కిరణ్, జగన్ రెడ్డి, శంకర్ రావు, నాయకులు జోగి రెడ్డి, మల్లం వెంకట్ గౌడ్, చిర్ర సంతోష్ రెడ్డి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ పోరాట పటిమతోనే తెలంగాణ రాష్ట్ర కల నెరవేరింది

- BRSV రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం దశాబ్దాల కాలంగా విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, కెసిఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ మహత్తరమైన పోరాటంతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అప్పటి కేంద్ర ప్రభుత్వం తలొగ్గి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని BRS పార్టీ విద్యార్థి విభాగము రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేములరాజు అన్నారు.. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ.. నీళ్లు నిధులు నియామకాల కోసం జరిగిన తెలంగాణ పోరాటంలో ఎంతోమంది తమ ప్రాణాలు ఫణంగా పెట్టి రాష్ట్ర కోసం పోరాడాలని చాలామంది వారు ప్రాణ సైతం అర్పించి అమరులయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధినేత కెసిఆర్ గారి నాయకత్వంలో దేశంలోని సంక్షేమ రంగంలో ప్రగతిలో తెలంగాణ రాష్ట్రం దేశానికి తలమాలికగా నిలిచిందని, కేసీఆర్ పరిపాలనలో రాష్ట్రంలో స్వర్ణయుగం అయిందని అన్నారు. ప్రభుత్వం అందించిన అనేక కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యా అని మిషన్ భగీరథ ,మిషను, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యం వందలాది గురుకుల పాఠశాల ఏర్పాటు ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి పరిపాలన జరిగిందని గుర్తుచేశారు. సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను వారి ఆశయాలను తుంగలో తొక్కి నియంత పరిపాలన చేయడానికి ప్రయత్నం జరుగుతున్నాయని తెలంగాణలో ఉన్నటువంటి మేధావి వర్గం విద్యార్థులు యువత ఆలోచించి ప్రభుత్వ యొక్క చర్యలను ఎప్పటికప్పుడు గమనిస్తూ కోట్లాడీ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని సందర్భంగా కోరారు.

## గుడుంబా రహిత దేవరకొండగా అడుగులు వేస్తున్న ఎక్సైజ్ శాఖ

- ఎస్.శ్రీనివాస్, ఎక్సైజ్ ప్రొహిబిషన్ ఇన్స్పెక్టర్



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్రాన్ని గుడుంబా రహిత రాష్ట్రంగా, జిల్లాల వారీగా ప్రతి గ్రామంలో సంపూర్ణ గుడుంబా రహిత గ్రామంగా తీర్చిదిద్దాలుగా సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేసిందని దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పదవ ఆవిర్భావ దినోత్సవన్ని పురస్కరించుకొని ఎక్సైజ్ డైరెక్టర్, జిల్లా ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సూపరిడెంట్ బి సంతోష్ ఆదేశాల మేరకు శనివారం డిండి మండలంలోని పలు గ్రామాలలో సోదాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సంతోష్ ఆదేశాల మేరకు డిస్టిక్ ఎన్ఫోర్స్మెంట్, ట్రాన్స్పోర్ట్స్, జాయింట్ రైట్స్, ఆర్గనైజేషన్ చేయడం జరిగిందని అన్నారు. గుడుంబాను పూర్తిగానిర్మూలించడానికి జూన్ ఒకటో తారీకు నుండి నెలరోజులపాటు యాక్షన్ ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలంలో ప్రత్యేక అధికారులను నియమించి, గ్రామాల వారీగా సోదాలు నిర్వహిస్తామని అన్నారు. గుడుంబా, సారా తయారీలో ఉపయోగించే నల్ల బెల్లం పటిక అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎవరైనా అక్రమంగా వ్యాపారం చేస్తే పోలీసు వారికి తెలియపరచాలని ఆయన ప్రజలను కోరారు.

## డివిజన్ స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ ప్రారంభం



**జయభేరి, దేవరకొండ :**

స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు డివిజన్ స్థాయి కరాటే బెల్ట్ టెస్ట్ ను అధ్యక్షుడు N V T, నేరేడు గొమ్ము PACS చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, తెలంగాణ, ఏపీ చీప్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్, గౌరవ అధ్యక్షులు పంతులాల్ నాయక్ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అధ్యక్షుడు NVT మాట్లాడుతూ క్రీడాకారులకు కళాకారులకు దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ యొక్క డివిజన్ స్థాయి కరాటే బెల్టు టెస్టు కి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, అమ్మాయిలకు ఈ యొక్క మార్షల్ ఆర్ట్స్ ఎంతో అవసరమని అన్నారు అలాగే పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేసినారు. 104 మంది వరకు ఈ యొక్క బెల్ట్ టెస్ట్ లో పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి 6 వాడు కౌన్సిలర్ తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, కరాటే మాస్టర్ శ్రీను (కోటి డోజోష్), పులి కంటి భాస్కర్, డాన్స్ మాస్టర్ జగన్, రాంబాబు, తాళ్ల సురేష్, సంజయ్, చంద్రకళ, సైదులు, శ్రీనివాస్, రాము, ఎన్ శైలేష్, మాస్టర్స్ పవన్ కళ్యాణ్, బాలు, వెంకట్, సురేష్, ఆకాష్ (మూవీ ఆర్టిస్ట్) ప్రసన్న, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.





## పదోన్నతిపై వెళ్తున్న అధికారికి సన్మానం

- జెడ్ ఎం మెంబెర్ ఇమ్మడి భద్రయ్య

**జయభేరి, దేవరకొండ :**

ఎల్ఐసి బ్రాంచ్ లో అడ్వైజర్ గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ నల్లగొండ 2 బ్రాంచ్ కి పదోన్నతి పై వెళ్తున్న సందర్భంగా దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ ఎల్ఐసి ఏజెంట్ ,జెడ్ ఎం క్లబ్ మెంబెర్ ఇమ్మడి భద్రయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. దేవరకొండ బ్రాంచ్ లో వారు చేసిన విజయాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఇమ్మడి భద్రయ్య మాట్లాడుతూ.. పదోన్నతిపై వెళ్తున్న శ్రీనివాస్ వారి ఉద్యోగ జీవితంలో అంకితభావంతో పనిచేసి, అధికారుల మన్ననలు పొందారని, అదే సందర్భంలో జీవిత బీమా సంస్థలో చురుగ్గా పాల్గొన్నారని ప్రశంసించారు. ఇదే రకమైన ఒరవడితో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ, అధికారుల మన్ననలు పొందుతూ, జీవిత బీమా సంస్థ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. పదోన్నతి పై వెళ్తున్న వారు మరిన్ని పదోన్నతులు పొంది తిరిగి దేవరకొండకు రావాలని ఆకాంక్షించారు.

# ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కరపత్రాల ఆవిష్కరణ

**జయభేరి, దేవరకొండ :**

పట్టణంలోని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన గోడ పత్రిక (బ్రౌచర్) ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, అసోసియేట్ ప్రొఫెసర్. అల్వాల. రవి, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి .ఉపేందర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి కోర్సుకు వేరు వేరు శాఖలు ఉన్నాయని అన్నారు. గత 42 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఏకైక కళాశాల అని ఈ కళాశాలలో ఎందరో గొప్ప వ్యక్తులు చదువుకున్నారని గుర్తు చేశారు. పీహెచ్డీ, ఎన్ ఈటి, ఎస్ ఈటి అర్హత కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన ఉంటుందని అన్నారు.

12000 పుస్తకాలు కలిగిన సువిశాల లైబ్రరీ అందుబాటులో ఉందని, ఆధునిక సదుపాయాలతో కలిగిన ల్యాబ్,లేబరేటరీస్ సౌకర్యం




ఉందని తెలిపారు.. ఇక్కడి వాతావరణం చాల ఆహ్లాదకరంగా ఉంటుందని,ఇక్కడి విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ఈ కళాశాల మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్గొండకు అనుసంధానమై ఉందని, ఇందులో సుమారుగా 540 మంది విద్యార్థులు, 30 మంది అధ్యాపకులు ఉన్నారని అన్నారు. ఈ కళాశాలలో ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్, అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకురాలు డాక్టర్ కె పృథు, ఎన్సీసీ కోఆర్డినేటర్ ఎన్. బాల, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ సి హెచ్. లింగమయ్య, తెలుగు విభాగాధిపతి జి.కోటయ్య, ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ ఎం.ప్రభాకర్, డాక్టర్. వి. మకట్ లాల్ తో పాటుగా ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## టిప్పర్ కిందపడి వ్యక్తి మృతి



**జయభేరి, మేడ్చల్ :**

విధులు ముగించుకుని వ్యక్తి టిప్పర్ కింద కూర్చోగా అది గమనించని టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని నడపడంతో అతనిపైకి ఎక్కగా అక్కడికక్కిడే వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్టేషన్ పరిధిలోని ఓ క్రషర్ వద్ద చోటు చోసుకుంది. ఎస్ఐ మురళీధర్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట జిల్లా ములుగు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన బాలెంకి వెంకటయ్య(55) మేడ్చల్ మండలం రావల్ కోల్ గ్రామ పరిధిలో ఉన్న రాక్ సిలికాన్ క్రషర్స్ లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజులాగే శనివారం విధులకు హజరైన వెంకటయ్య మధ్యాహ్నం 12 గంటల సమయంలో పని ముగించుకుని ఎండ తీవ్రతకు ఆగి ఉన్న ఓ టిప్పర్ కింద కూర్చున్నాడు. గమనించని టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని స్టార్ట్ చేసి ఒక్కసారిగా కదల్చడంతో దాని కింద కూర్చున్న వెంకటయ్య పైకి ఎక్కింది. వాహనం టైర్లు అతనిపై నుండి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మేడ్చల్ పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

# ఇచ్చట పనులు జరుగుచున్నవి జాగ్రత్తగా ఉండండి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కమిషనర్ TVSN త్రిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వర్షాకాలంలో బిల్డింగ్ నిర్మాణదారులు బిల్డింగ్ నిర్మాణ దశలో తీసుకోవలసిన జాగ్రత్తలపై బిల్డర్లతో సమావేశం నిర్వహించనైనది. ఇట్టి సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గారు మాట్లాడుతూ వర్షాలు, ఈదురుగాలులతో జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ బిల్డింగ్ నిర్మాణాల చుట్టూ గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేసుకోవాలని, నిర్మాణాల వద్ద "ఇచ్చట పనులు జరుగుచున్నవి జాగ్రత్తగా ఉండండి" అని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసుకోవాలని, నిర్మాణంలో ఉన్న భవనాల చుట్టూ వాహనాలను పార్కింగ్ చేయకుండా చూడాలని, భారీ వర్షాలు కురిసే సందర్భంలో నిర్మాణంలో ఉన్న భవనాల కింద ఎవర్ని



ఉండకుండా చూడాలని ఎవరికీ ఏ విధమైన హాని కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మరియు వానకాలం ప్రారంభమైనందున ఎలాంటి సెల్లార్లు తీయకూడదని బిల్డర్లకు సూచించినారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్మాణం చేయుచున్న భవన యజమానులు, బిల్డర్లు, సంబంధిత సైట్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.



# లెక్కింపునకు సర్వం సిద్ధం..

- ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి.. 4న ఉదయం 8కి షురూ
- 5న నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ లెక్కింపు
- అన్ని చోట్లా మూడంచెల భద్రత: సీఈఓ వికాస్‌రాజ్

**జయభేరి, హైదరాబాద్, జూన్ 1:**



రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) కార్యాలయం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. కౌంటింగ్ కేంద్రాలు, హాళ్లు, టేబుళ్లు, అధికారులు, సిబ్బంది, పోలీసు బందోబస్తు తదితర ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. మే 13వ తేదీన రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు పోలైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఈ నెల 4వ తేదీన ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి, ఆ తర్వాత ఈవీఎంలలోని ఓట్లను లెక్కిస్తారు. లెక్కింపు కోసం రాష్ట్రవ్యాప్తంగా 34 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ల కౌంటింగ్ కోసం 19 హాళ్లు, ఈవీఎం ఓట్ల లెక్కింపు కోసం 118 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకటి చొప్పున, చేవెళ్ల పార్లమెంటు స్థానంలోని మహేశ్వరంలో మాత్రం రెండు హాళ్లు... మొత్తం 120 హాళ్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో మొత్తం 2.18 లక్షల పోస్టల్ బ్యాలెట్లు వచ్చాయని, వీటి లెక్కింపు కోసం 276 కౌంటింగ్ టేబుళ్లు, ఈవీఎంల ఓట్ల లెక్కింపు కోసం 1,855 టేబుళ్లను ఏర్పాటు చేశామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) వికాస్‌రాజ్ తెలిపారు. శనివారం బీఆర్కే భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్ల గురించి ఆయన వివరించారు. ఈ మేరకు, తొలుత స్ట్రాంగ్ రూంల నుంచి లెక్కింపు కేంద్రాలకు ఈవీఎంలను తరలిస్తారు. 4వ తేదీన ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. 8.30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. ఈవీఎంలను టేబుళ్లపైకి చేర్చడం, లెక్కించడం, సరిపోల్చుకోవడం, వాటిని రిటర్నింగ్ అధికారి నిర్ధారించుకుని ప్రకటించడం వంటి ప్రక్రియల కారణంగా తొలి రౌండు ఫలితం వెల్లడికి గంటరన్నర సమయం పట్టనుంది. ఆ తర్వాతి రౌండ్లు త్వరితగతిన పూర్తవుతాయి. ఒక్కో రౌండుకు 20 నిమిషాల సమయం పట్టే అవకాశముంది.

మధ్యాహ్నం 3 గంటలకల్లా తొలి ఫలితం వెలువడుతుంది. అన్ని లోక్‌సభ స్థానాల ఫలితాలు సాయంత్రం 4, 5 గంటలకల్లా వెల్లడవుతాయి. అత్యల్పంగా నిజామాబాద్ లోక్‌సభ స్థానంలోని ఆర్మూర్ అసెంబ్లీ నియోజకవర్గం, ఖమ్మం లోక్‌సభ స్థానంలోని అశ్వారావుపేట, మహబూబాబాద్ లోక్‌సభ స్థానంలోని భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఓట్ల లెక్కింపు 13 రౌండ్లలోనే పూర్తి కానుంది. కరీంనగర్‌లోని చొప్పదండి, హైదరాబాద్ స్థానంలోని యాకుత్‌పురా, నల్లగొండలోని దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఓట్ల లెక్కింపు అత్యధికంగా 24 రౌండ్ల వరకు కొనసాగుతుంది. చాలా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు 18 నుంచి 21 రౌండ్లలో పూర్తవుతోంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఐదు పోలింగ్ స్టేషన్లను ర్యాండమ్‌గా ఎంపిక చేసి, వాటిలోని వీవీప్యాట్‌ల ఓటర్ స్లిప్పులను లెక్కిస్తారు. వాటిని, ఈవీఎంలలోని ఓట్లతో సరిపోల్చుకుంటారు. ప్రతి రౌండు ఫలితానికి సంబంధించి రాజకీయ పార్టీల ఏజెంట్లు ఫామ్ '17 సీ'పై సంతకం చేయాల్సి ఉంటుంది. అనంతరం రిటర్నింగ్ అధికారి సంతకం చేస్తారు. ఆ తర్వాత కేంద్ర ఎన్నికల అబ్జర్వర్ ఫలితాన్ని ప్రకటిస్తారు. ఫలితాల కోసం 78 ప్రాంతాల్లో స్క్రీన్లను ఏర్పాటు చేశారు.

**కట్టుదిట్టమైన భద్రత**

కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వికాస్‌రాజ్ వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మొత్తం 12 కంపెనీల కేంద్ర బలగాలతో బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. మూడు దశలుగా బందోబస్తు ఉంటుందని, మొదటి దశ కింద కౌంటింగ్ హాల్‌లో, రెండో దశ కింద కౌంటింగ్ క్యాంప్‌సలో, మూడో దశ కింద కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్లలోపు భద్రత ఉంటుందని వివరించారు. కౌంటింగ్ కేంద్రం పరిసరాల్లోకి ఎలాంటి వాహనాలను అనుమతించబోమని, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తీసుకురావడానికి వీల్లేదని తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లు, సిబ్బందికి సెల్‌ఫోన్‌లకు అనుమతి ఉండదన్నారు. కౌంటింగ్ కేంద్రంలోని ప్రతి మూలనూ కవర్ చేసేలా సీసీ కెమెరాల నిఘా ఉంటుందన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి కౌంటింగ్ కేంద్రాల వరకు ఈవీఎంల తరలింపు కోసం ప్రత్యేక మార్గాలుంటాయని, ఈ మార్గాలకు బారికేడ్లు, పటిష్ఠ భద్రత ఉంటుందని తెలిపారు.

ఓట్ల లెక్కింపు కోసం 10 వేల మంది సిబ్బంది సేవలను ఉపయోగించుకుంటున్నామని, నియోజకవర్గాలవారీగా ఓట్ల లెక్కింపు సిబ్బందిని ర్యాండమ్‌గా కేటాయిస్తామన్నారు. లెక్కింపు రోజు ఉదయం 5 గంటలకు మరోసారి ర్యాండమ్‌గా సిబ్బందిని కేటాయిస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద 49 మంది కేంద్ర అబ్జర్వర్లు, 2,414 మందికిపైగా మైక్రో అబ్జర్వర్లు ఉంటారని పేర్కొన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లతో కలుపుకొని 800 మంది వరకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సిబ్బంది ఉంటారన్నారు. కౌటింగ్ రోజున మద్యం దుకాణాలు మూసి ఉంచాలని తెలిపారు. ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పోలీసులు అనుమతి ఇస్తే ర్యాలీలు చేసుకోవచ్చన్నారు. ఎలక్ట్రానిక్ పోస్టల్ బ్యాలెట్ల కోసం 135 ఈటీపీబీఎస్ స్కానర్లను ఏర్పాటు చేశామని వికాస్‌రాజ్ వెల్లడించారు. ఆదివారం ఉదయం 8 గంటల వరకు ఎలక్ట్రానిక్ పోస్టల్ బ్యాలెట్లను అనుమతిస్తామన్నారు.

**ఎమ్మెల్సీ ఉపఎన్నిక కౌంటింగ్ నేడే**

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ఆదివారం మహబూబ్‌నగర్‌లో జరుగుతుందని వికాస్‌రాజ్ తెలిపారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. అభ్యర్థులు తక్కువగానే ఉండటంతో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే విజేత ఎవరో వెంటనే తేలిపోతుందన్నారు. మార్చి 28న ఉప ఎన్నికపోలింగ్ జరగగా, ఏప్రిల్ 2వ తేదీనే కౌంటింగ్ జరగాల్సి ఉంది. అయితే, ఈ ఫలితం ప్రభావం పార్లమెంట్ ఎన్నికలపై పడుతుందన్న కోణంలో కౌంటింగ్‌ను జూన్ 2కు వాయిదా వేశారు.

**5న నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నిక కౌంటింగ్**

నల్లగొండఖమ్మంవరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక కౌంటింగ్ ఈ నెల 5న నల్లగొండ సమీపంలోని దుప్పలపల్లిలో జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ మొదలవుతుందని, నాలుగు కౌంటింగ్ హాల్స్‌లో 24 టేబుళ్లు ఉంటాయని, మొత్తం 900 మంది సిబ్బంది నియమించామని వివరించారు. ఈ స్థానానికి మొత్తం 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని తెలిపారు.

# దండకారణ్యంలో 'కగార్' పేరిట మరణహోమం

- ఆపరేషన్ 'కాగార్' ను వెంటనీ నిలిపి వేయాలి
- నిజనిర్ధారణ బృందాని పోలీసులు అడ్డుకోవడం మానవ హక్కుల ఉల్లంఘనే
- కార్పరేట్ ప్రయోజనాల కోసం అడివిని నెత్తుటి మడుగుగా మార్చిన మోడీ సర్కార్
- సీపీఐ( యం ఎల్) చంద్రు పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ

**జయభేరి, హైదరాబాద్ జూన్ 1**



చెత్తిస్ ఘ ఢ్ లో ఆదివాసీలను,వారికి ప్రాతినిధ్యం వహిస్తున్న మావోయిస్టులను నిర్మూలించే లక్ష్యంతో "ఆపరేషన్ కాగార్ ని మోడీ ప్రభుత్వం అమలు చేయడాన్ని సీపీఐ( యం ఎల్) చంద్రు పుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ తీవ్రంగా నిరసించింది. ఆదివాసి ప్రజలపై జరుగుతున్న హత్యకాండపై మరియు వరుసగా జరిగిన 120 మంది మావోయిస్టుల భూటకపు ఎన్కౌంటర్లను తీవ్రంగా నిరసిస్తూ జరిగిన బహిరంగ సభలో వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పాల్గొని తీవ్రంగా ఖండిస్తూ సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జీచే న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌరహక్కుల సంఘం(సి.ఎల్.సి.), ప్రజాస్వామిక హక్కుల సంఘాల సమన్వయ సంస్థ( సిడిఆం) ఆధ్వర్యంలో జరిగిన బహిరంగ సభకు గడ్డం లక్షణ్, నారాయణ రావు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. జనవరి 1 నుండి మరణ హోమాన్ని సాగిస్తుంది,అడివి ప్రాంతాన్ని రక్తసిక్తము చేస్తుంది,వరుసగా బూటకపు ఎదురు కాల్పులకు దిగి ,వందల మంది ఆదివాసీ లను కాల్చిచంపి ,ఆదివాసీ గూడ లను కూల్చి వేస్తూ ,అమాయక ఆదివాసీలను ఆడువుల నుండి తరిమి కొడుతున్నారని సీపీఐ(యం ఎల్) సీపీ రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ సంఘటనలపై నిజనిర్ధారణ కోసం CDRO, పౌరహక్కుల సంఘం 52 మందితో కూడిన నిజనిర్ధారణ కమిటీ మే 30న చేత్తిస్ ఘూ ఢ్ దండకారణ్యానికి వెళ్ళింది వారిని కుంట. వద్ద CRPF అడ్డుకోవడం ,మానవ హక్కుల ఉల్లంఘనే , నిజనిర్ధారణ బృందం కుంట నుండి వెనుదిరిగి బీజా పూర్ మీదుగా వెళ్లేందుకు బయలు దేరి తే తరగూడ వద్ద CRPF బలగాలు,పోలీసు లు అక్కడ అడ్డుకున్నారు ,బృందని అడ్డుకోవడమే కాకుండా ,ఇది "వార్ జోన్ " ఇక్కడ రావడం నిషిద్ధం అని ,తిరిగి వెళ్ళిపోవాల్సిందిగా లేని పక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని నిజనిర్ధారణ బృందని హెచ్చరించడం తీవ్రమైన చర్య కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ ,బీజేపీ ప్రభుత్వం, బహుళజాతి. కంపిణీలు, చేస్తున్న కుట్ర ఆడువు లో ఉన్న అపారమైన ఖనిజ, నిది,నిక్షేపాలు,రంగురాలు,ముడిసరుకు,సంపదను దోచుకెళ్ళేందుకే , అడువులో మావోయిస్టు రహిత దేశం పేరుతో సొంత అడివి జాతి ప్రజలపైన యుద్ధం ప్రకటించడం మోడీ,అమీషా,రాజ్ నాథ్ సింగ్, వీరి పరివేక్షణలో ఈ యుద్ధం కొనసాగుతున్నది.బడా కార్పరేట్ ప్రయోజనాల కోసం అడివిని నెత్తుటి మడుగుగా మార్చే మోడీ సర్కార్ పాసిస్ట్ చర్యను మా పార్టీ తీవ్రంగా కండిస్తుంది వివిధ హక్కుల సంఘాలు నియమించిన నిజనిర్ధారణ కమిటీని అడ్డుకోవడం మా పార్టీ తీవ్రంగా కండిస్తుంది. ఈ చర్యను మనవతవదులు,మేదావులు,అభ్యుదయవాదులు,ప్రజాస్వామిక వాదులు, ఖండించి ప్రజా హక్కుల సాధనకై ఐక్య ఉద్యమాలకు కలిసి రావాల్సిందిగా పిలుపు నిచ్చింది. పేసా చట్టాన్ని, రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూల్లను అమలు చేయాలని, ఛత్తీస్ ఘడ్ ప్రాంతంలో ఉన్నటువంటి సాయుధ మిలిటరీ క్యాంపులన్నింటిని ఎత్తివేయాలని, హక్కుల సంఘాలకు, ప్రజాసంఘాలకు, ప్రజాస్వామిక వాదులకు నిజనిర్ధారణ చేయడానికి అవకాశం కల్పించాలని, వెంటనే ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం మావోయిస్టులతో జరిగే శాంతి చర్చలకు అనువైన వాతవరణం కల్పించి, శాంతి చర్చలు జరిపించాలని ముక్త ఖంఠంతో డిమాండ్ చేసిన వారిలో ప్రొఫెసర్ హరగోపాల్, సిపిఎం డి.జి. నర్సింగరరావు, సిడిఆం క్రాంతి చైతన్య, సిఎల్సీ చిట్టిబాబు, చంద్రశేఖర్, వీక్షణం వేణుగోపాల్, విరసం పాణి, సిపిఐ (ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ మల్లెపల్లి ప్రబాకర్, న్యూడెమోక్రసీ వేములపల్లి వెంకట రామయ్య, మాస్ లైన్ హన్మేశ్, ఇఫ్టూ అనురాధ, అరుణోదయ విమల, భారత అరుణోదయ ఇనుప సురేష్, రైతు సమాజ వేధిక కన్నెగంటి రవి, అమరుల బంధుమిత్రుల సంఘం పద్మ కుమారి, ప్రజాకళామండలి డి. జాన్ మరియు తదితరులు ఉన్నారు.




## మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డుకు ఎంపిక

**జయభేరి, దేవరకొండ :**

పట్టణంలోని గాంధీ బజార్ కు చెందిన చోల్లేటి భాస్కరాచారి గతం 45 సంవత్సరాలగా స్వర్ణకారుల సంఘం, బీసీ సంక్షేమ సంఘం, చత్రపతి శివాజీ, వివిధ సామాజిక ఉద్యమంలో సంస్కృత ఉద్యమంలలో ముందుండి అనేక రకముల పదవులు చేస్తూ ప్రజలే నా ఊపిరి అని నిత్యం ప్రజల కోసం,ప్రజా ఉద్యమంలో పాల్గొని నిత్యం సమాజ సేవ చేసినందుకుగాను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ, నల్లగొండ జిల్లా సెలెక్టెడ్ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అవార్డును ఎన్నిక చేశారు. ఎన్నిక చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును హైదరాబాద్ లో బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేల నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా మహాత్మా జ్యోతిబా పూలే జాతీయ అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు. బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను, ఈ అవార్డుతో సమాజంలో తన పై ఇంకా బాధ్యత పెరిగిందని, మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని చోల్లేటి భాస్కరాచారి తెలిపారు.

## ట్యాంక్‌బండ్ పరేడ్ గ్రౌండ్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు..!

**జయభేరి, హైదరాబాద్:**

రాష్ట్రావతరణ వేడుకల సందర్భంగా ట్యాంక్‌బండ్, పరేడ్‌గ్రౌండ్ ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని సీపీ కె. శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ట్యాంక్ బండ్‌పై శనివారం ఉదయం నుంచి ఆదివారం రాత్రి 12 గంటల వరకు, గన్‌పార్క్ వద్ద ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 10గంటల వరకు, పరేడ్‌గ్రౌండ్ పరిసరాల్లో ఆదివారం ఉదయం 6గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు వాహనాల రాకపోకలపై ఆంక్షలుంటాయని తెలిపారు.

**ట్యాంక్ బండ్ పరిసరాల్లో**

అప్పర్ ట్యాంక్‌బండ్‌పై శనివారం ఉదయం 6 గంటల నుంచి జూన్ 2 రాత్రి 12 గంటల వరకు వాహనాల రాకపోకలపై ఆంక్షలుంటాయి. నల్లగుట్ట జంక్షన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపునకు వచ్చేవాహనాలను రాణిగంజ్ వైపునకు మళ్లిస్తారు. రాణిగంజ్ నుంచి నెక్లెస్ రోటరీ వైపునకు వచ్చే వాహనాలను మినిస్టర్ రోడ్ వైపునకు మళ్లిస్తారు. వీవీ స్టాచ్యూ వైపు నుంచి నెక్లెస్ రోటరీ వైపునకు వచ్చే వాహనాలను నల్లగుట్ట వైపు నకు పంపుతారు. పాత సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ వైపునుంచి వచ్చేవాహనాలను రవీంద్రభారతి వైపునకు మళ్లిస్తారు. ఇక్బాల్ మినార్ వైపునుంచి వచ్చే వాహనాలను తెలుగుతల్లి ఫ్లైఓవర్ మీదుగా స్టీల్‌బ్రిడ్జి వైపున కు పంపుతారు. లిబర్టీ, బషీర్‌బాగ్ వైపునుంచి వచ్చేవాహనాలను అంబేడ్కర్ విగ్రహం నుంచి తెలుగుతల్లి ఫ్లైఓవర్ వైపునకు మళ్లిస్తారు. బండమైసమ్మ క్రాస్‌రోడ్ నుంచి వచ్చేవాహనాలను ఇందిరాపార్క్ వైపునకు పంపుతారు. కవాడిగూడ వైపునుంచి వచ్చేవాహనాలను బైబిల్ హౌస్, డీబీఆర్ మిల్స్ వైపునకు పంపుతారు.

**గన్‌పార్క్ పరిసరాల్లో**

సైఫాబాద్ పాత పోలీస్‌స్టేషన్, రవీంద్రభారతి జంక్షన్ నుంచి వచ్చే వాహనాలను నాంపల్లి టి జంక్షన్ వైపు అనుమతించరు. నాంపల్లి టి జంక్షన్ వైపు నుంచి వచ్చే వాహనాలను ఏఆర్ పెట్రోల్ పంప్ మీదుగా బీజేఆర్ విగ్రహం వైపునకు పంపుతారు. రవీంద్రభారతి, ఏఆర్ పెట్రోల్ బంక్ జంక్షన్‌ల వద్ద భారీగా ట్రాఫిక్ ఉండే అవకాశముంది. పరేడ్ గ్రౌండ్స్ పరిసరాల్లో, బేగంపేట వైపునుంచి సికింద్రాబాద్ వైపునకు వచ్చేవాహనాలను సీటీఓ, తివోలీ, వైఎంసీఏ, సంగీత్ క్రాస్‌రోడ్స్ వైపునకు పంపుతారు. బేగంపేట నుంచి కార్ఖానా వైపునకు వెళ్లే వాహనాలను పాట్నీ, వైఎంసీఏ వైపునకు మళ్లిస్తారు. ఆర్‌పీ రోడ్ వైపునుంచి తిరుమలగిరి వైపు వెళ్లే వాహనాలను ప్యాట్నీ, క్లాక్ టవర్, వైఎంసీఏ వైపు పంపుతారు. సంగీత్ నుంచి బేగంపేట వైపునకు వచ్చేవాహనాలను క్లాక్ టవర్, ప్యారడైజ్ మీదుగా రసూల్‌పురా దారికి పంపుతారు. ఆలుగడ్డబావి వైపు నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి వైపు వెళ్లేవాహనాలను సీటీఓ, రాణిగంజ్ వైపునకు పంపుతారు. బోయిపల్లి వైపు నుంచి తివోలీ వైపు వచ్చే వాహనాలను సీటీఓ వైపునకు పంపుతారు. కార్ఖానా, జేబీఎస్, తిరుమలగిరి వైపు నుంచి ప్యాట్నీవైపునకు వెళ్లే వాహనాలను స్వీకార్ ఉపకార్, వైఎంసీఏ, క్లాక్‌టవర్ వైపునకు పంపుతారు. తివోలి క్రాస్‌రోడ్స్, ప్లాజా క్రాస్‌రోడ్స్ నుంచి పరేడ్ గ్రౌండ్‌కు వెళ్లే దారిని మూసివేస్తారు. ఆయా రూట్లలో ప్రయాణించే వాహనదారులు ఈ ఆంక్షలను దృష్టిలో ఉంచుకొని, ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించి రద్దీని నివారించాలని సీపీ విజ్ఞప్తి చేశారు.

## మారిన పోలీస్ లోగో

**జయభేరి, హైదరాబాద్:**

రాష్ట్ర ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీని అధికారికంగా మార్చిన విషయం తెలిసిందే. ప్రభుత్వ నిర్ణయానికి తగ్గట్లుగా పోలీస్ శాఖలోనూ అధికారులు లోగోలను మారుస్తున్నారు.అందులో భాగంగానే ఇప్పటి వరకు టీఎస్ ఎస్పీ, తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ గా ఉన్న లోగోను టీజీఎస్పీ, తెలంగాణ స్పెషల్ పోలీస్ గా మార్చారు. టీజీ ఎస్పీ లోగో మార్పును ఆ విభాగం అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు. టీఎస్ ఎస్పీ బెటాలియన్ల లోగోలు సైతం టీజీ ఎస్పీ బెటాలియన్లుగా లోగోల్లో మార్పులు చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి తగ్గట్లుగా త్వరలోనే పోలీస్ శాఖలోని మిగతా విభాగాల లోగోల్లోనూ మార్పులు చోటు చేసుకోనున్నాయి.




# ధనాధన్‌కు సై

**నేటి నుంచి టీ20 ప్రపంచకప్ టోర్నీ**
**వెస్టిండీస్, అమెరికా వేదికలుగా మ్యాచ్‌లు**
**నాలుగు గ్రూపులతో 20 జట్లు బరిలోకి**
**టైటిల్ ఫేవరేట్స్‌గా భారత్, ఇంగ్లండ్, ఆసీస్**

ధనాధన్‌కు ధమాకాకు రంగం సిద్ధమైంది. మండు వేసవిలో ఐపీఎల్‌ను ఆస్వాదించిన అభిమానులకు ఇప్పుడు టీ20 ప్రపంచకప్ రూపంలో మరో మెగా టోర్నీకి రానే వచ్చేసింది. అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా ఫోర్లు, సిక్సర్లతో అలరించేందుకు క్రికెటర్లు కదనోత్సాహంతో ఉన్నారు. గతానికి భిన్నంగా 20 జట్లతో కలయికతో దాదాపు నెల రోజుల పాటు జరుగబోతున్న మెగాటోర్నీ పలు కొత్త రికార్డులకు వేదిక కాబోతున్నది. బేస్‌బాల్, బాస్కెట్‌బాల్‌ను అమితంగా ప్రేమించే అగ్రరాజ్యం అమెరికా గడ్డపై క్రికెట్‌కు ఆదరణ కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఐదేసి జట్లు నాలుగు గ్రూపులుగా బరిలోకి దిగుతున్న టోర్నీలో భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, పాకిస్థాన్ టైటిల్ ఫేవరేట్లుగా సై అంటున్నాయి. తమదైన రోజున ఎంతటి మేటి జట్టునైనా మట్టికరిపించే టీమ్‌ఇండియా తమ సుదీర్ఘ కలను సాకారం చేసుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నది. ఆతిథ్య అమెరికా, కెనడా పోరుతో మెగాటోర్నీకి ఆదివారం ఉదయం తెరలేవబోతున్నది.

పొట్టి ప్రపంచకప్ పోరుకు సమయం ఆసన్నమైంది. ఆదివారం ఉదయం ఆరు గంటలకు అమెరికా, కెనడా మధ్య పోరుతో టీ20 ప్రపంచకప్ టోర్నీ అధికారికంగా ప్రారంభం కాబోతున్నది. తొలిసారి మెగాటోర్నీకి ఆతిథ్యమిస్తున్న అమెరికా అందుకు తగ్గట్లు భారీ ఏర్పాట్లు చేసింది. డల్లాస్‌లోని గ్రాండ్ ప్రెయరీ స్టేడియంలో సరిహద్దు దేశాలు అమెరికా, కెనడా ముఖాముఖి తలపడనున్నాయి. మరో పోరులో పసికూన పపువా న్యుగినియా.. మాజీ చాంపియన్ వెస్టిండీస్‌ను ఎదుర్కొనుంది. ఇదిలా ఉంటే మెగాటోర్నీలో టైటిల్ ఫేవరేట్‌గా భావిస్తున్న భారత్..ఈ నెల 5న తమ తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌తో ఆడుతుంది. మొత్తంగా దాదాపు 30 రోజుల వ్యవధిలో టోర్నీలో 55 మ్యాచ్‌లు జరుగుతాయి. లీగ్ దశ మ్యాచ్‌లకు అమెరికా ఆతిథ్యమిస్తుండగా, అటు లీగ్‌తో పాటు సూపర్ 8, సెమీఫైనల్స్, ఫైనల్ పోరు వెస్టిండీస్ దీవుల్లో జరుగనున్నాయి.

గతానికి భిన్నంగా క్రికెట్‌ను విశ్వవ్యాప్తం చేయాలన్న ఐసీసీ ప్రణాళికలో భాగంగా ఈసారి జట్ల ప్రాతినిధ్యాన్ని 20కి పెంచారు. 2022లో టాప్ 8లో నిలిచిన జట్లు ఈ మెగాటోర్నీకి నేరుగా అర్హత సాధించాయి. దీనికి తోడు ఆతిథ్య హోదాలో అమెరికా, వెస్టిండీస్ టోర్నీలోకి వచ్చాయి. మిగతా జట్ల విషయానికొస్తే..యూరోపియన్ క్వాలిఫయర్ నుంచి ఐర్లాండ్, స్కాట్లాండ్, అమెరికా క్వాలిఫయర్ నుంచి కెనడా, ఆసియా క్వాలిఫయర్ నుంచి నేపాల్, ఒమన్, ఆఫ్రికా క్వాలిఫయర్ నుంచి నమీబియా, ఉగాండా, ఈస్ట్ ఆసియా పసిఫిక్ క్వాలిఫయర్ నుంచి పపువా న్యుగినియా బెర్తులు దక్కించుకున్నాయి.

ఈ ప్రపంచకప్‌లో మొత్తం 20 జట్లు ఐదేసి జట్లతో నాలుగు గ్రూపులుగా విడిపోతాయి. ఇందులో ఒక్కో జట్టు నాలుగు మ్యాచ్‌లు ఆడుతుంది. నాలుగు గ్రూపుల్లో టాప్ 2లో నిలిచే జట్లు సూపర్ 8కు అర్హత సాధిస్తాయి. ఈ ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి మూడు మ్యాచ్‌లు ఆడుతాయి. టాప్ 2లో నిలిచిన జట్లు సెమీఫైనల్లో నిలుస్తాయి.

ప్రపంచకప్‌లో ఏ మ్యాచ్ టై అయినా..ఫలితం కోసం సూపర్ ఓవర్ ఆడిస్తారు. ఒకవేళ సూపర్ ఓవర్ టై అయితే ఫలితం వచ్చే వరకు మళ్లీ ఆడిస్తారు. గ్రూపు దశలో, సూపర్ 8 దశలో వర్షం అంతరాయం కల్గిస్తే..ఇరు జట్లు కనీసం ఐదు ఓవర్ల పాటు మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. లేదంటే ఇరు జట్లు పాయింట్లు సమంగా పంచుకుంటాయి. లీగ్ దశతో పాటు సూపర్ 8కు రిజర్వ్ డే లేవు. నాకౌట్ దశలో ఫలితం కోసం ఇరు జట్లు కనీసం 10 ఓవర్ల పాటు ఆడాల్సి ఉంటుంది. నాకౌట్ దశలో తొలి సెమీస్‌కు మాత్రం రిజర్వ్ డేను కేటాయించగా, రెండో సెమీస్‌కు, ఫైనల్‌కు ఒక రోజే విరామం ఉండటంతో రెండో సెమీస్‌కు రిజర్వ్ డే లేకుండా పోయింది. అయితే తొలి సెమీస్‌కు మ్యాచ్ ఫలితం తేలేందుకు అదనంగా 190 నిమిషాలు కేటాయించగా, రెండో సెమీస్‌కు 250 నిమిషాలు ఇచ్చారు. దీనికి తోడు ఈసారి కొత్తగా స్టాప్‌క్లాక్‌ను తీసుకొచ్చారు. దీని ప్రకారం ఇరు జట్లు తమ ఇన్నింగ్స్‌ను నిర్ణీత సమయంలో ముగించాల్సి ఉంటుంది. లేకుంటే ఆయా జట్లపై పెనాల్టీ పడుతుంది.

**ఏ గ్రూపులో ఏ జట్లు**

గ్రూపు ఏ: భారత్, పాకిస్థాన్, యూఎస్ఏ, కెనడా, ఐర్లాండ్
గ్రూపు బీ: ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, నమీబియా, ఒమన్, స్కాట్లాండ్
గ్రూపు సీ: వెస్టిండీస్, న్యూజిలాండ్, అఫ్గానిస్థాన్, పపువా న్యుగినియా, ఉగాండా
గ్రూపు డీ: దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, నెదర్లాండ్స్



# నిద్ర తక్కువైతే సంతానోత్పత్తిపై ప్రభావం..

నిద్ర లేకపోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. మానవుని ప్రాథమిక అవసరాలలో నిద్ర ఒకటి. కానీ కొన్నిసార్లు మనం నిద్రలేమితో బాధపడుతాం. అందువల్ల నిద్రలేమి రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. నిజానికి ఇది సంతానోత్పత్తిని కూడా నాశనం చేస్తుంది. నిద్రలేమి ఒక్కటే కాదు ధూమపానం, మద్యపానం, చెడు జీవనశైలి, ఆహారం వంటివి మీకు కొన్ని సవాళ్లను కలిగిస్తాయి.

**మానసిక ఆరోగ్యం**

మానసిక ఆరోగ్యం, శారీరక ఆరోగ్యం అన్నీ తరచుగా నిద్రలేమితో ముడిపడి ఉంటాయి. ఇది పురుషులు, మహిళలు ఇద్దరినీ ప్రభావితం చేస్తుంది. మన శరీరం సక్రమంగా పనిచేయడానికి, ఆరోగ్యంతో ముందుకు సాగడానికి నిద్ర అనేది అన్నింటికీ సహాయపడుతుంది. కానీ ఇది సాధ్యం కానప్పుడు ఒత్తిడి, ఆందోళనకు గురయ్యే అవకాశం ఉంది. అలాంటి వాటిపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. ఇది మీ సంతానోత్పత్తిని కూడా ప్రభావితం చేస్తుంది.

**పునరుత్పత్తి ఆరోగ్యంపై ప్రభావం**

నిద్రలేమి మహిళల పునరుత్పత్తి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. హార్మోన్ల హెచ్చుతగ్గులు తరచుగా దీని ఫలితంగా ఉంటాయి. ఈ రకమైన హార్మోన్ల మార్పులు సంతానోత్పత్తి అవకాశాన్ని తగ్గిస్తాయి. అండోత్సర్గానికి సంబంధించిన రుగ్మతలు, రుతుక్రమ రుగ్మతలు, స్పెర్మ్ నాణ్యత లేకపోవడం, పురుషులలో స్పెర్మ్ ఆకారం ఇవన్నీ దీనికి సంబంధించినవి. హార్మోన్ల అసమతుల్యత లైంగిక ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.

**హార్మోన్ల మార్పులు**


ఇది కాకుండా నిద్ర లేకపోవడం పురుషులు, స్త్రీలలో వివిధ ఒత్తిడితో కూడిన హార్మోన్ల మార్పులకు దారి తీస్తుంది. నిద్ర లేకపోవడం ఈస్ట్రోజెన్, టెస్టోస్టెరాన్, ఇతర పునరుత్పత్తి హార్మోన్ల స్థాయిలకు కూడా అంతరాయం కలిగిస్తుంది. మీరు ఈ విషయాలన్నింటిలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మెలటోనిన్ మనకు నిద్రపోవడానికి సహాయపడే హార్మోన్. ఇది మీ అండోత్సర్గానికి కూడా సహాయపడుతుంది. నిద్ర లేకపోవడం అంటే శరీరాన్ని నాశనం చేయడమే. ఇలా చేయడం ద్వారా, ఇది అండోత్సర్గము, సంతానోత్పత్తిని కూడా ప్రభావితం అవుతుంది.

**8 గంటల నిద్ర**

సాధారణ పరిస్థితుల్లో కూడా కనీసం 8 గంటలు నిద్రపోయేలా చూసుకోండి. అయితే ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే రోజుకు కనీసం 67 గంటలు నిద్రపోవాలి. కానీ 9 గంటల కంటే ఎక్కువ నిద్రపోకుండా ప్రయత్నించండి. ఇది కూడా మీ సంతానోత్పత్తి, ఇతర ఆరోగ్య సమస్యలను ప్రభావితం చేస్తుంది. నేషనల్ స్లీప్ ఫౌండేషన్ అధ్యయనం ప్రకారం రాత్రికి 78 గంటలు నిద్రించే వారు ఇతరుల కంటే మెరుగైన IVF విజయాన్ని కలిగి ఉంటారు. కానీ 7 గంటల కంటే తక్కువ నిద్రపోయే వారికి గర్భం దాల్చే అవకాశం 15శాతం మాత్రమే. ఆరోగ్యకరమైన గర్భం కోసం కనీసం 78 గంటల నిద్ర చాలా ముఖ్యం.

**నిద్రకు చిట్కాలు**

మీ నిద్రను మెరుగుపరచడానికి మీరు చేయగలిగే కొన్ని విషయాలు ఉన్నాయి. వ్యాయామం కూడా మీ నిద్రను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల ఏరోబిక్ వ్యాయామం చేయాలని లక్ష్యంగా పెట్టుకోండి. మీ శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచండి. మీరు బాగా నిద్రపోవడానికి సహాయపడండి. సాధారణ నిద్రవేళను సెట్ చేయడానికి జాగ్రత్తగా ఉండండి. గర్భధారణకు ఇది చాలా ముఖ్యం. తెల్లవారుజాము వరకు నిద్ర గురించి చింతించకుండా కచ్చితమైన సమయాన్ని అలవాటు చేసుకోండి. మీరు ఫోన్ స్క్రీన్ వాడకం తగ్గించాలి. ఇది తరచుగా మీ నిద్రకు భంగం కలిగిస్తుంది. నిద్రకు ముందు కాఫీ వంటి వాటిని తీసుకోవద్దు. సరిగ్గా విశ్రాంతి తీసుకోవడానికి జాగ్రత్త వహించండి. గోరువెచ్చని నీటితో స్నానం చేయడం, ధ్యానం చేయడం వల్ల కూడా మంచి నిద్ర వస్తుంది.



# వెజిటేరియన్స్ బరువు తగ్గేందుకు..

**వెజిటేరియన్స్ బరువు తగ్గడానికి కొన్ని చిట్కాలు పాటించాలి. అంటే కొన్ని రకాల ఆహారాలు తింటే ఈజీగా బరువు తగ్గవచ్చు.**

ఊబకాయం చాలా మందికి ఆరోగ్య సమస్యలకు కారణం. ఊబకాయం ఆరోగ్య సంక్షోభాలు, ఆరోగ్య సవాళ్లు, నిరంతర ఆరోగ్య సమస్యలకు కారణం అవుతుంది. అయితే బరువు తగ్గే ప్రక్రియలో నాన్ వెజ్ తినేవారికి చాలా మంది డైట్ గురించి చెబుతారు. కానీ వెజిటేరియన్స్ గురించి మాత్రం సరిగా ఎవ్వరూ చెప్పరు. శాకాహారమే తినడం అలవాటు చేసుకున్న వారు బరువు తగ్గడం కష్టమేనన్న అవగాహన ఉంది. కానీ ఇది నిజం కాదు.

ఊబకాయం శాఖాహారులు, మాంసాహారులు అనే తేడా లేకుండా సమస్యలను కలిగిస్తుంది. అయితే దీనిని నివారించడానికి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మనం చేయగలిగే కొన్ని విషయాలు ఉన్నాయి. మీరు శాఖాహారులైతే, బరువు తగ్గడానికి ఎలాంటి ఆహారాలు చేర్చుకోవాలో చూద్దాం.

**కాయధాన్యాలు :** ప్రోటీన్, ఫైబర్ స్టోర్ హౌస్ అని మనకు తెలుసు. పప్పును చిరుతిండిగా తింటే ఆకలి తగ్గుతుంది. మీ ఆహారంలో పప్పును చేర్చుకోవడం కూడా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీన్ని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల శాకాహారులు తగినంత ప్రొటీన్‌లను పొందేందుకు కూడా సహాయపడుతుంది.

**చిక్‌పీస్ :** చిక్‌పీస్‌లో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది మీ ఆకలిని పూర్తిగా నియంత్రించడంలో సహాయపడుతుంది. దీని ద్వారా, శరీరానికి అవసరమైన మూలకాలు అందుతాయి. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మరికొన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.

**బచ్చలికూర :** బచ్చలికూరలో కేలరీలు తక్కువగా ఉన్నప్పటికీ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇది మీ ఆరోగ్య పరంగా గొప్ప మార్పులను తెస్తుంది. అంతే కాదు ఆరోగ్యానికి సవాల్ విసిరే శరీరంలోని కొవ్వును తొలగించి శరీరానికి మరిన్ని ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది.

**బ్లాక్ బీన్స్ :** బ్లాక్ బీన్స్ ప్రోటీన్, ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఇది అధిక ఆకలిని పూర్తిగా తొలగించడానికి సహాయపడుతుంది. ఇది కాకుండా, ఎక్కువ కూరగాయలు తినడం ద్వారా శరీరానికి లభించే ప్రోటీన్ మొత్తాన్ని సరైన పద్ధతిలో బదిలీ చేయడం, గ్రహించడం సాధ్యమవుతుంది. బ్లాక్ బీన్స్ ను ఆహారంలో చేర్చుకోవడం వల్ల బరువు తగ్గుతుంది.

**బ్రోకలీ :** బ్రోకలీలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇలా రకరకాలుగా తింటే ఆరోగ్యం పరంగా మార్పు వస్తుంది. లక్షణాలను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీని ద్వారా కొద్ది రోజుల్లోనే శరీరంలో జరిగే అనేక మార్పులను అర్థం చేసుకోవచ్చు. ఇది కొలెస్ట్రాల్ వంటి ఆరోగ్యసవాళ్లతో పోరాడడంలో కూడా సహాయపడుతుంది.

**పండ్లు :** బెర్రీలు, యాపిల్స్ వంటి పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని ద్వారా శరీరానికి వచ్చే అనేక సమస్యలను త్వరగా నివారించవచ్చు. ఊబకాయంతో పోరాడడంలో కూడా పండ్లు చాలా సహాయపడతాయి.

శాకాహారులు కూడా సరైన డైట్ పాటిస్తే ఈజీగా బరువు తగ్గుతారు. ఇందుకోసం మీరు పైన చెప్పిన ఆహారాలను రోజూ తీసుకోండి. అయితే మీకు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే మాత్రం తప్పకుండా నిపుణులను సంప్రదించండి.









## ఏడాది చివర్లో వీరమల్లు సందడి

హిస్టరీలో ఉన్న పాత్రలను తీసుకొని, వాటి చుట్టూ అల్లిన కల్పిత జానపద కథ 'హరిహరవీరమల్లు'. ప్రకటన వచ్చిన నాటినుంచి పవన్‌కల్యాణ్ అభిమానులే కాక, యావత్ సినీప్రియులంతా ఆ సినిమాకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవన్‌కల్యాణ్ ఇందులో రాబిన్‌హుడ్ తరహా పాత్ర చేస్తుండటం విశేషం. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో ఈ సినిమా మూడొంతులు షూటింగ్ పూర్తిచేసుకోగా, మిగతా షూటింగ్, పోస్ట్‌ప్రొడక్షన్ పనులను క్రిష్ పర్యవేక్షణలో దర్శకుడు జ్యోతికృష్ణ పూర్తి చేస్తున్నారు. ఈ యాక్షన్ అడ్వెంచర్ మూవీ కోసం ప్రత్యేకంగా 17వ శతాబ్దం నాటి చార్మినార్, ఎర్రకోట, మచిలీపట్నం ఓడరేవు వంటి భారీ సెట్లను అంతర్జాతీయ నిర్మాణ విలువలతో రాజీ లేకుండా నిర్మించారు. తాజా అప్డేట్ ఏంటంటే.. ఈ సినిమాకు దర్శకుడు మారినట్టే, ఇప్పుడు డీవోపీ కూడా మారాడు. ఇప్పటివరకూ జ్ఞానశేఖర్ వి.ఎస్ ఛాయాగ్రహణం అందించగా, ఆయన స్థానంగా ఇప్పుడు మనోజ్ పరమహంస వచ్చి చేరారు. మిగతా షూటింగ్‌ను త్వరితగతిన పూర్తి చేసేందుకు చిత్ర యూనిట్ లొకేషన్లు వెతికే పనిలో పడింది. మరోవైపు ఇప్పటివరకూ జరిగిన షూటింగ్‌కు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా శరవేగంగా జరుగుతున్నది. ఈ ఏడాది చివరికల్లా 'హరిహర వీరమల్లు పార్ట్ 1' 'స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'ను విడుదల చేయడానికి టీమ్ సిద్ధమయింది. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీడియోల్, సునీల్, నోరా ఫతేహి కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి, నిర్మాత: ఎ.దయాకర్‌రావు, సమర్పణ: ఏ.ఎం.రత్నం.

## ఫోకస్ అంతా ఆ హీరోలపైనే

'ఏ మాయ చేశావె' సినిమాతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది సమంత. తెలుగుతోపాటు పలు భాషల సినిమాల్లో నటిస్తూ మంచి నటిగా గుర్తింపు తెచ్చుకున్నది. వరుస సినిమాలు చేస్తున్నప్పుడే అక్కినేని నాగచైతన్యను ప్రేమించి పెండ్లి చేసుకున్నది. పలు కారణాలతో విడాకులు తీసుకుంది కూడా. ఆ తర్వాత అనుకోకుండా సమంత.. మయోసైటిస్ బారిన పడ్డది. కొంతకాలం విరామం తీసుకుని విదేశాలకు వెళ్లి చికిత్స చేయించుకున్నది. మయోసైటిస్ నుంచి కోలుకున్న అనంతరం 'సిటాడెల్' సిరీస్‌లో నటించింది సామ్. అయితే, తెలుగులో ఈ బ్యూటీకి అవకాశాలు రావడం లేదని సినీ వర్గాల్లో వార్తలు వస్తున్నాయి. నాగచైతన్యతో విడాకులు తీసుకున్న అనంతరం సమంతకు టాలీవుడ్‌లో అవకాశాలు దక్కడం లేదని, అందుకే తెలుగు సినిమాల్లో ఆమె నటించడం లేదని అభిమానులు భావిస్తున్నారు. కాగా, మయోసైటిస్‌కు చికిత్స తీసుకునేందుకు సంవత్సరంపాటు సినిమాలకు దూరంగా ఉన్నది సామ్. ఈ సమయంలో ఇండస్ట్రీలోకి పలువురు కొత్త హీరోయిన్లు వచ్చారని, అందుకే ఆమెకు అవకాశాలు తగ్గాయని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తున్నది. అల్లు అర్జున్, అట్లీ దర్శకత్వంలో తెరకెక్కబోయే సినిమాలో సామ్ హీరోయిన్‌గా నటించనుందని వార్తలు వచ్చినప్పటికీ అధికారిక ప్రకటన రాలేదు. ప్రస్తుతం సామ్.. సొంత బ్యానర్‌లో ఒక సినిమా చేస్తుండగా, మరో వెబ్ సిరీస్‌లో నటిస్తున్నది. కాగా, టాలీవుడ్‌లో స్టార్ హీరోల పక్కన నటించకూడదని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది. అంతేకాదు, బాలీవుడ్ హీరోలతో సినిమాలు చేయడంపైనే ఎక్కువగా ఫోకస్ చేసిందని టాక్.






## అది నాకు అవసరం

అందం, నటన, డ్యాన్స్‌తో అభిమానులను అలరిస్తున్నది మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా. నటనకు ఆస్కారం ఉన్న క్యారెక్టర్లతోపాటు గ్లామర్ రోల్స్‌తోనూ మెప్పిస్తున్న ఈ బ్యూటీ.. తాజాగా ముద్దు సీన్లతోపాటు శృంగార సన్నివేశాల్లో నటించకూడదనే రూల్‌ను పక్కన పెట్టేసింది. 'లస్ట్ స్టోరీస్2'లో తమన్నా నటించిన సన్నివేశాలు అభిమానులకు కంటి మీద కునుకు లేకుండా చేశాయి. 'లస్ట్ స్టోరీస్2' సిరీస్‌లో శృంగార సన్నివేశాల్లో నటించడంపై ఒక ఇంటర్వ్యూలో బోల్డ్ కామెంట్స్ చేసిందీ భామ. 'లస్ట్ స్టోరీస్ మొదటి భాగం చూసిన తర్వాత శృంగార సన్నివేశాలపై నా అభిప్రాయమే మారిపోయింది. బోల్డ్‌గా కనిపిస్తే తప్పేంటి అని నన్ను నేనే ప్రశ్నించుకున్నాను. అందుకే 'లస్ట్ స్టోరీస్2'లో నటించాను. అభిమానులు ఇలాంటి సిరీస్‌లు, సీన్లు చూడడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ప్రజలు నన్ను ఎలా చూడాలని అనుకుంటున్నారో అలాగే స్క్రీన్‌పై కనిపించాలి. నటిగా అది నాకు అవసరం. బోల్డ్ సీన్స్‌లో నటించేటప్పుడు టెన్షన్ పడలేదు. ఆ క్రెడిట్ విజయ్ వర్మకు దక్కుతుంది. తను నన్ను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారు' అని చెప్పుకొచ్చింది తమన్నా.

## చురకత్తుల సవ్యసాచి

నిఖిల్ యుద్ధవీరుడిగా నటిస్తున్న చిత్రం 'స్వయంభూ'. సంయుక్త, నభా నటేష్ కథానాయికలు. భరత్ కృష్ణమాచారి దర్శకుడు. భువన్, శ్రీకర్ నిర్మాతలు. షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. తాజాగా బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలకు ఛాయాగ్రహణం అందించిన కె.కె.సెంథిల్‌కుమార్ 'స్వయంభు'లో భాగమయ్యారు. ఈ సినిమా కోసం హైదరాబాద్‌లో భారీ సెట్లను నిర్మించారు. ప్రస్తుతం షూటింగ్ అక్కడే జరుగుతున్నది. నిఖిల్ కెరీర్‌లో ఇది అత్యంత భారీ చిత్రమని మేకింగ్ వీడియో చెప్పకనే చెబుతున్నది. శనివారం నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్‌ని విడుదల చేశారు. రెండు కత్తులతో శత్రువులను దునుమాడే సవ్యసాచిలా ఈ పోస్టర్‌లో నిఖిల్ కనిపిస్తున్నారు. నిఖిల్ 20వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంగీతం: రవి బస్రూర్, సమర్పణ: ఠాగూర్ మధు, నిర్మాణం: పిక్సెల్ స్టూడియోస్.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com